జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
బుధవారం, మార్చి 25, 2026 పేజీలు: 7

## యంగ్ ఇండియా పాఠశాల పనులు

# వేగవంతం చేయాలి

-నిర్మాణ పనులను గడువులోగా పూర్తి చేయాలి
-రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలు పాటించాలి
-వచ్చే విధ్యా సంవత్సరం నాటికి పనులు పూర్తి చేయాలి
-నాగర్‌కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ : మార్చి 24 (ప్రజా జ్యోతి)** నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలోని తూడుకుర్తి గ్రామంలో నిర్మాణంలో కొనసాగుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నిర్మాణ ప్రదేశాన్ని ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిని సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి,వచ్చే

-మిగతా 2లో..

## ఎస్సీ,ఎస్టీ. అట్రాసిటీ కేసులలో బాధితులకు

# సత్వర న్యాయం

### మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా




## చేనేత కార్మికుల సమస్యల

# పరిష్కారానికి కృషి

### చేనేత కార్మికుల ఇళ్లకు వెళ్లి మగ్గాలను పరిశీలించిన గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా



**గద్వాల మార్చి 24 :** గద్వాల చేనేత జరీ చీరలు ఎంతో ప్రఖ్యాతి చెందాయని, ఇక్కడి చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం గట్టు మండలం ఆరగిద్ద గ్రామంలో పలువురు చేనేత కార్మికుల ఇళ్లకు వెళ్లి కలెక్టర్ మగ్గాలను పరిశీలించారు.

-మిగతా 2లో..

## ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల కల్పనకు

# సత్వర చర్యలు

### వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.



**వనపర్తి మార్చి 24.** ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, వైద్యులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఎం ఐ డి సి ఇంజనీర్లను ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, మాతా శిశు సంరక్షణ కేంద్రం సూపరింటెండెంట్ లతో కలిసి కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రిలో

-మిగతా 2లో..

## ఎస్సీ,ఎస్టీ. అట్రాసిటీ కేసులలో బాధితులకు

# సత్వర న్యాయం

మహబూబ్ నగర్, మార్చి24 :

జిల్లాలోని ఎస్. సి., ఎస్. టి. అట్రాసిటీ కేసులలో బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం వి.సి.కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఎస్.పి.డి జానకి తో కలిసి జిల్లా అధికారులు, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు అధికారులతో కలిసి జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించి ఎస్.సి.,ఎస్. టి కేసుల పురోగతి,సంక్షేమ చర్యల పై సమీక్షించారు.సమావేశం లో తొలుత గత సమావేశం లో చర్చించిన విషయాలపై తీసుకున్న చర్యా నివేదిక పై చర్చించారుసమావేశంలో 2019 నుండి 2026 వరకు ఎస్.సి.,ఎస్టీ అట్రాసిటీ నమోదైన కేసులు ,బాధితులకు పరిహారం చెల్లింపు,పెండింగ్ కేసుల పై చర్చించారు.జిల్లాలో 2019 నుండి 2026 వరకు 380 కేసుల్లో 224 కేసుల్లో 38 కోట్ల 33 లక్షల 7 వేల 500 రూ లు బాధితులకు పరిహారం అందించినట్లు తెలిపారు.156 కేసులు పెండింగ్ లో నున్నట్లు అధికారులు వివరించారు. బడ్జెట్ కు ప్రభుత్వానికి పంపించినట్లు తెలిపారు.ఎస్.సి.,ఎస్. టి అట్రాసిటీ కేసులు,సమస్యల పరిష్కారం కు సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.ప్రతి నెల చివరన నిర్వహించే

పౌర హక్కుల దినోత్సవం పై అధికారులు జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులకు ముందుగా సమాచారం అందించాలని సబ్యులు కోరగా జిల్లా కలెక్టర్ స్పందించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

సభ్యులు లక్ష్మణ్ మాట్లాడుతూ

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో లక్ష్మి నగర్ సర్వే నంబర్ 247,250 ఎస్. సి కార్పొరేషన్ కు కేటాయించిన 5 ఎకరాల 3 గుంటల భూమి లో ఆక్రమణలు చేస్తూ భవనాలు నిర్మిస్తున్నారని ,వాటిని తొలగించాలని కోరారు.గత సమావేశం లో సభ్యులు ప్రస్తావించిన మేరకు కలెక్టర్,ఆర్.డి.ఓ లు సందర్శించినట్లు,తర్వాత సర్వే చేసి ఖాళీ స్థలం లో హద్దులు నిర్ణయించినట్లు ఆర్.డి.ఓ అధికారులు కలెక్టర్ కు తెలిపారు

జిల్లా కలెక్టర్ స్పందిస్తూ కోర్ట్ కేసులు ఉంటే కేసు పురోగతి,స్థలం పరిశీలించి రిపోర్ట్ చేయాలని ఆర్.డి.ఓ ను ఆదేశించారు .గ్రామాల్లో చెరువుల్లో మత్స్య సొసైటీ లు ఏర్పాటు చేసేప్పుడు 5 శాతం ఎస్.సి.,ఎస్.టి.లకు సభ్యత్వం కల్పించాలని,మత్స్య అధికారులు కల్పించటం లేదని అన్నారు.జిల్లా కలెక్టర్ స్పందిస్తూ మత్స్య శాఖ అధికారి పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు.

సభ్యులు చంద్ర శేఖర్ మాట్లాడుతూ పాఠశాల ల్లో ఎస్.సి.,ఎస్.టి విద్యార్థులకు చెప్పులు లేవని సమావేశం లో తెలిపారు.

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిని సునీత మాట్లాడుతూ ఎస్.సి.,ఎస్.టి విద్యార్థులకు షూస్,చెప్పులు పంపిణీ చేసినట్లు తెలిపారు

జిల్లా కలెక్టర్ స్పందిస్తూ సభ్యులు ప్రస్తావించిన పాటశాలల్లో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిని తనిఖీ చేసి విద్యార్థుల సంఖ్య కు అనుగుణంగా షూస్, చెప్పులు పంపిణీ పరిశీలించాలని ఆదేశించారు

ఎస్.పి.డి.జానకి మాట్లాడుతూ పోలీస్ శాఖ ద్వారా ఎస్.సి.,ఎస్.టి.అట్రాసిటీ కేసుల లో సత్వరం స్పందించి చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్

హరిప్రియ,అదనపు ఎస్.పి.రత్నం,డి. ఎస్.పి.వెంకటేశ్వర్లు,ఆర్.డి. ఓ నవీన్,షెడ్యూల్డ్ కులాల అబివృద్ధి అధికారిణి డి.సునీత,పరిశ్రమల శాఖ జి. ఎం.యాదయ్య,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఛత్రునాయక్,.బి.సి. అభివృద్ధి అధికారిని ఇందిర,ఎల్.డి.ఎం.చంద్ర శేఖర్, విజిలెన్స్,మానిటరింగ్ కమిటీ సభ్యులు కె.లక్ష్మణ్,రవీంద్ర బాబు,చంద్ర శేఖర్,బాలయ్య,,వివిధ శాఖల తదితరులు పాల్గొన్నారు.

### యంగ్ ఇండియా పాఠశాల పనులు

## వేగవంతం చేయాలి



విద్యా సంవత్సరం జూన్ నాటికి అన్ని పనులు పూర్తి చేయాలని ఇంజనీర్లు,కాంట్రాక్టర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలస్యం జరగకుండా కట్టుదిట్టమైన ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఈ పాఠశాలలు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా కీలక పాత్ర పోషిస్తాయన్నారు.

అందువల్ల నిర్మాణ పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయడం అందరు బాధ్యతగా భావించాలని సూచించారు.పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు సిద్ధం కావాల్సిన అవసరం ఉందని,తరగతి గదులు ఆధునిక సౌకర్యాలతో నిర్మించడంతో పాటు, విద్యార్థుల కోసం విశాలమైన డార్మిటరీలు, సక్రమమైన గాలి,వెలుతురు ఇతర సౌకర్యాలు అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్,ఎంట్రన్స్,గ్రౌండ్ గ్రౌండ్,క్రికెట్ మైదానం,ఆట స్థలాలు,త్రాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్య వసతుల వంటి అన్ని అంశాలను నాణ్యతతో నిర్మించాలన్నారు.పనులు వేగంగా పూర్తి చేయడమే కాక నిర్మాణంలో ఎటువంటి రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని భవిష్యత్తులోవిద్యార్థులకు సురక్షితమైన,సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడమే ప్రధాన లక్ష్యమనిఈ ప్రాజెక్ట్ పూర్తయిన తరువాత విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలతో విద్యా వాతావరణం అందుబాటులోకి వస్తుందని,జిల్లా విద్యా రంగ అభివృద్ధికి దోహదం చేస్తుందని ఆశాభావాన్నివ్యక్తం చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల కల్పనకు సత్వర చర్యలు

ఒక కోటి రూపాయల నిధులతో కొత్తగా ఏర్పాటు చేయనున్న సి.టి.స్కాన్ సెంటరు, సదరం క్యాంపు కేంద్రాలలో జరుగుచున్న పనుల పురోగతిని పరిశీలించారు. వీటితో పాటు ఆసుపత్రికి అవసరమైన వీల్ చైర్లు, బి.పి. కొలిచే మిషన్లు ఇతర మౌలిక సదుపాయాలు సమకూర్చుకోడానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాల్సిందిగా ఆదేశించారు. ఏప్రిల్ మొదటి వారంలో ప్రారంభోత్సవం చేసుకునే విధంగా సి .టి స్కాన్, సదరం క్యాంపు గదుల నిర్మాణం త్వరగా పూర్తి చేసి అందులో సమకూర్చాల్సిన యంత్ర సామాగ్రికి వెంటనే ఆర్డరు పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

శిథిలావస్తలో ఉన్న పాత క్షయ వ్యాధి వార్డు గదులను తొలగించండి.

ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంతకు ముందు ఉన్న పాత క్షయ వ్యాధి భవనం పూర్తిగా శిలావస్థకు చేరుకున్నందున రోడ్లు భవనాల ఇంజనీరు ఆమోదంతో భవనాన్ని తొలగించాలని సూచించారు. వర్షాకాలంలో తడిచి కూలిపోయే ప్రమాదం ఉన్నందున అంతకంటే ముందే శిథిలాలను తొలగించాలని సహాయ ఇంజనీరును ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కేంద్రాన్ని సందర్శించారు. ఇప్పటి వరకు ఎంత మంది కిశోర బాలికలకు వ్యాక్సిన్ ఇచ్చారు, బాలికల వెంట తల్లిదండ్రులు వస్తున్నారా లేదా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.

మహిళలకు వచ్చే గర్భాశయ క్యాన్సరు వ్యాధి ఎప్పటికీ రాకుండా ఉండటానికి ప్రస్తుతం 14-15 సంవత్సరాల కిషోర బాలికలకు హెచ్.పి.వి. వ్యాక్సిన్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. అమ్మాయిలు కేవలం ఒకసారి మాత్రమే ఈ వ్యాక్సిన్ తీసుకుంటే జీవితంలో ఎప్పుడూ క్యాన్సర్ దరిచేరదు. ఇంతటి మహత్తరమైన ఈ వ్యాక్సిన్ పట్ల తల్లిదండ్రులు, కిషోర బాలికలకు అవగాహన కల్పించి ప్రతి కిషోర బాలికకు సురక్షితమైన హెచ్.పి.వి వ్యాక్సిన్ ఇప్పించి సర్వైకల్ క్యాన్సర్ నుండి కాపాడుకునేవిధంగా చూడాలని వైద్య సిబ్బందిని సూచించారు. అంతకు ముందు కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రిలో తనకు సి.బి.పి. , హెచ్.బి.1 రక్త పరీక్షలు చేయించుకున్నారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా సాయినాథ్ రెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. అరుణ కుమారి, డా. పరిమళ, ఇతర వైద్య సిబ్బంది, తెలంగాణ యం.ఐ.డి.సి సహాయ ఇంజనీరు శివ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

### చేనేత కార్మికుల సమస్యల

# పరిష్కారానికి కృషి



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరగిద్ద చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి సంస్థ ఆధ్వర్యంలో నేసిన చేనేత చీరలను నేరుగా మార్కెటింగ్ చేసుకోవాలని సూచించారు. సంస్థ కార్మికులు ఆర్థికంగా ఎదిగేందుకు వర్కింగ్ క్యాపిటల్ కింద రూ.98 లక్షల రుణాలు ఇవ్వాలని గతంలోనే డిసిసిబి బ్యాంకులో అడగగా రాలేదని సంఘం అధ్యక్షుడు నర్సప్ప కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కలెక్టర్ ఎల్డీఎం శ్రీనివాసరావుతో మాట్లాడి బ్యాంకు రుణాలు మంజూరు చేయిస్తామని తెలిపారు. చేనేత చీరల తయారీకి కావాల్సిన ముడి సరకు, యంత్రాలు, డిజైనింగ్, తదితర విషయాల గురించి చేనేత కార్మికులు కలెక్టర్ కు వివరించారు. ఒక చీర తయారు చేయడానికి పట్టే సమయం, చీరల డిజైన్ బట్టి ధరలు, నాణ్యత గురించి కార్మికులు సమగ్రంగా కలెక్టర్ కు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ను చేనేత కార్మికులు సన్మానించారు. అనంతరం ఆరిగిద్ద గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, ఒక ఏరియాలో ఇళ్లమీదుగా ఉన్న హై టెన్షన్ విద్యుత్ తీగల సమస్యను గ్రామస్తులు కలెక్టర్ కు తెలియజేశారు. విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ వారికి తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్మాణంలో ఉన్న వాష్రూమ్స్ ను కలెక్టర్ ఈ సందర్భంగా పరిశీలించారు. అలాగే గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గురించి కలెక్టర్ సంబంధిత అధికారులను అడిగారు. నిర్మాణంలో ఉన్న ఒక ఇందిరమ్మ ఇంటిని కలెక్టర్ సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు. లబ్ధిదారులు ప్రభుత్వము అందించే రూ.5 లక్షలతో పాటు, తాము జమ చేసుకున్న డబ్బుతో ఇంటిని నిర్మించుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో గట్టు మండల ఎంపీడీవో చెన్నయ్య, చేనేత జౌళి శాఖ డివో సుధారాణి, గ్రామ సర్పంచ్ బాలకృష్ణ, తదితరులున్నారు.



# ప్రజలకు పథకాల మీద అవగహన అవసరం

### –చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చి 24 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం అమ్మిరెడ్డిపల్లె గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ విజ్ఞాన సదస్సును పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ.కే.సురేష్ మరియు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ శ్రీ.కే.లప్మిపతి గౌడ్ గారు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ మరియు డిఫెన్స్ కౌన్సిల్ వారు మాట్లాడుతూ వ్యవసాయం అంటే ఆహారం, పశు గ్రాసం, నార, ఇంధనం కోసం మొక్కలను, జంతువులను పెంచడం, భూమిని సాగు చేయడం; ఇది మానవ నాగరికతకు మూలం, దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక, ఇందులో పంటలు పండించడం, పశుపోషణ, నీటి యాజమాన్యం, సాంకేతికత వినియోగం ముఖ్యమైన అంశాలు, ఆధునిక కాలంలో సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ప్రాముఖ్యత సంతరించుకుంటున్నాయి.రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం తగ్గించి సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలి. ఇది మన ఆరోగ్యానికే కాదు, భూమికి కూడా మంచిది. భూసార పరీక్షలు చేయించుకోవడం, పంటల బీమా గురించి తెలుసుకోవడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చు. అధిక దిగుబడినిచ్చే విత్తనాలు, డ్రిప్ ఇరిగేషన్ వంటివి నీటిని ఆదా చేస్తాయని తెలిపారు. న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందన్ని అన్నారు. మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం, సంస్కరణ) చట్టం తెలిపారు. అక్షరాస్యత మరియు చట్టపరమైన అవగాహన మరియు ముఖ్యంగా, సమాజంలోని బలహీన వర్గాలకు హక్కులు, బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, తమ పిల్లలకు చిన్నవయస్సులో పెళ్లిళ్లు చేస్తే పెద్దవారిదే తప్పుగా తల్లితండ్రుల నిర్వహణ, స్త్రీ మరియు పురుష ఆధిక్యత, మహిళలకు రక్షణ చట్టం ఉన్నదని నిత్యవసర సరుకుల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ యొక్క రసీదులను జాగ్రత్తపరచుకొని నష్టం నీకు వారిని ఎదుర్కోకుండా తమను తాను కాపాడుకోవాలని తెలిపారు. వరకట్న వేదింపులు, సఖి






సెంటర్, వోల్డిగే హోమ్, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్ మరియు వినియోగదారుల హక్కుల రక్షణ అవగాహన మరియు న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, అమలు వంటివి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదవారు 15100 నెంబర్ కి కాల్ చేసి ఉచిత న్యాయాన్ని పొందవచ్చు అన్నారు. వరకట్న వేదింపులు, సఖి సెంటర్, వోల్డిగే హోమ్, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్ ప్రయోజనాలపై అవగాహన కలిపించారు. ఈ కార్యక్రమంలో మహేష్ (పంచాయతీ సెక్రటరీ), లక్ష్మి గ్రామా సర్పంచ్ , సురేందర్ నాయక్ హెడ్ కానిస్టేబుల్ , మరియు గ్రామా ప్రజలు, వార్డు మెంబెర్స్ , ఆశావర్కర్లు, పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్కు ఎదురు చూస్తున్న వికలాంగుడు

**కొల్లాపూర్ మార్చి 24 ప్రజా జ్యోతి**

పెంట్లవెల్లి మండల పరిధిలో ఉన్న మల్లేశ్వరం గ్రామ నివాసి ఎస్సీ మాల తిరుపతీ శ్రీనివాసులు తండ్రి నరసింహ వయసు 50 సంవత్సరాలు, చదువు ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నాను అదేవిధంగా శ్రీశైలం నిర్వాసితుని 1981లో మా గ్రామం నీటిమునకలో మునిగిపోయింది మా ఇల్లు భూములు సర్వస్వం కోల్పోయాము. నాటి నుండి నేటి వరకు ప్రభుత్వాలు నష్టపరిహారం ఉద్యోగము ఇవ్వలేదు,25 సంవత్సరాల క్రితం ఆర్టీసీ బస్సు యాక్సిడెంట్ కావడం వలన నడుము కాళ్లు విరగడం నడవలేని స్థితి అప్పుడుఆసుపత్రిలో చికిత్సపొందాను.అప్పటినుండి నాకాళ్ల నరాల బలహీనత సక్రమంగా పనిచేయడం లేదు సొట్టలు సొట్టలు నడక స్థితిగతుల జీవన ఉపాధి గురించి అనేకసార్లు ప్రభుత్వాలకు వికలాంగుడు పెన్షన్ దరఖాస్తులను అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించుకున్నాను, కానీ నాకు ఏమి ప్రయోజనం లేదు. అనంతరం యాక్సిడెంట్ సర్టిఫికెట్లతో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో వికలాంగుల సదర్ సర్టిఫికెట్ క్యాంపులో నిర్వహించారు అందులో భాగంగా నేను అప్లికేషన్ సమర్పించుకున్నాను, అయినా నాకు స్పందన లేదు. చిన్న చిన్న లోపాలున్న ఉన్నవారు సదర్ క్యాంపులో దొంగ సర్టిఫికెట్లను సర్టిఫికెట్లు సమర్పించుకోగా ప్రభుత్వము వారికి ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇచ్చి పెన్షన్ మంజూరు.అలాంటప్పుడు నాకు ఊన్న వికలాంగుడి వైఫల్యం కళ్ళముందు కనపడుతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని వికలాంగుడి ఆవేదన రాష్ట్ర ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా లో అనేకసార్లు సదర్ క్యాంపులు పెట్టగా అందులో కూడా నేను దరఖాస్తులు చేసుకున్న, అక్కడ ఉన్న ప్రభుత్వ డాక్టర్లు నన్ను డబ్బులు అడిగారు డబ్బులు ఇస్తే నీకు సర్టిఫికేట్ ఇస్తామని చెప్పారు కానీ నా దగ్గర డబ్బులు ఇచ్చే అంత స్తోమత లేక డబ్బులు ఇవ్వలేకపోయాను అందువలన నాకు సదర్ క్యాంపులో సర్టిఫికెట్ మంజూరు కాలేదు, ఇప్పటికైనా నా బాధ అర్థం చేసుకుని ప్రభుత్వం పాలకవర్గం వికలాంగు పెన్షన్ ఇప్పిస్తారని ప్రభుత్వాని కోరడమైనది, శ్రీశైలం డ్యామ్ కొర కు నీటి మునకలో భూములు ఇండ్లు ఆస్తులు కోల్పోయాను మళ్ళీ ఇప్పుడు ఫిజికల్ గా మానసికంగా



జీవన ఉపాధికి కరువై వికలాంగుడు పెన్షన్ కొరకు ఎదురుచూపు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము నాపై దయ ఉంచి నాకు వికలాంగుల కోటాలో పెన్షన్ మంజూరు చేస్తారని రాష్ట్ర ప్రభుత్వానికి మనవి.వికలాంగుల పెన్షన్ రిజెక్ట్ అవుతున్నదని ఆయన మంగళవారం రోజు మల్లేశ్వరం గ్రామంలో వారి ఆవేదనను ప్రభుత్వానికి వ్యక్తం చేశారు,

## శాంతి భద్రతలకు ప్రజలు సహకరించాలి

### –చిన్నంబావి మండల నూతన ఎస్ఐ రామన్‌గౌడ్

**చిన్నంబావి మార్చి 24 (ప్రజాజ్యోతి)**

మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అధికారిగా మంగళవారం ఎస్సై రామన్ గౌడు బాధ్యతలు స్వీకరించారు. మండల ఎస్సైగా ఉన్న నాగరాజు స్థానంలో ఎస్ఐ రామన్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామన్ గౌడ్ మాట్లాడుతూ చిన్నంబావి మండల ప్రజలు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని. అన్నారు గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని. ఎవరైనా చట్ట విరుద్ధమైన పనులు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ వ్యవస్థ ప్రజల భద్రత కోసమే పనిచేస్తుందని. ప్రజలు శాంతి భద్రతలకు సహకరించాలని కోరారు



## సింగోటం లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న నాగర్ కర్నూల్ జిల్లా పర్యటక శాఖ అధికారి కలవరాళ్ల నరసింహా



**కొల్లాపూర్ మార్చి 24 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ మండలం పరిధిలో ఉన్న సింగర్ గ్రామంలో వెలిసిన లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న నాగర్ కర్నూల్ జిల్లా పర్యటక శాఖ అధికారి కాలువరాళ్ల నరసింహ మాట్లాడుతూ.

99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా పర్యాటక క్షేత్రమైన సింగోటం దేవస్థానాన్ని సందర్శించిన జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల పర్యాటక శాఖ యాక్షన్ ప్లాన్ లో భాగంగా నేడు ప్రముఖ పర్యాటక క్షేత్రమైన సింగోటం లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానాన్ని నాగర్ కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ దర్శనం.ఈ సందర్బంగా ఆలయ సీనియర్ అధికారి జనంపల్లి జైపాల్ రెడ్డి మరియు దేవస్థానం సిబ్బంద్ది తో స్వచ్ఛత డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు.సింగోటం క్షేత్రానికి విచ్చేసే పర్యాటకుల సౌకర్యం కొరకు త్రాగునిరు అందుబాటులో ఉంచడం,పబ్లిక్ టాయిలెట్లు, దేవస్థాన ఆలయ ప్రాంగణం శుభ్రత మరియు పర్యాటకుల భద్రత గురించి తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా వారికి తెలియజేసారు.

## అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు

### బి ఆర్ ఎస్ వి జిల్లా నాయకుడుడి శేఖర్

**కొల్లాపూర్ మార్చి 24 ప్రజా జ్యోతి**

విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న రేవంత్ సర్కార్ తీరుకు నిరసనగా బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి. ఉదయమే అరెస్టు చేసిన పోలీసులుఈ సందర్భంగా బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు డి శేఖర్ మాట్లాడుతూ, బడ్జెట్ లో విద్యకు 18% ఇవ్వాలని కమిషన్ సిఫారసు చేస్తే ప్రభుత్వం 8%కే పరిమితం చేసింది.గత సంవత్సరం బడ్జెట్ లో పెట్టిన రీయింబర్స్మెంట్ నిధులను 80% కూడా విడుదల చేయలేదు అన్ని అన్నారు బకాయిలు రూ. 8 వేల కోట్లు ఉంటే బడ్జెట్ లో రూ.4 వేల కోట్లే కేటాయింపు విద్యార్థులను కళాశాల యాజమాన్యాలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ రూ.10 వేల కోట్ల బకాయిల ప్రస్తావన బడ్జెట్ కేటాయింపులో లేదు ఈ బడ్జెట్లో పెరిగిన ధరలకు అనుగుణంగా వివిధ కోర్సుల ఫీజులు పెంచుకునే అవకాశం కాలేజీ యాజమాన్యాలకు అవకాశం ఇచ్చిన ప్రభుత్వం, విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ పెంచాలనే ఆలోచన చేయలేదు అన్ని అన్నారు స్కూల్ విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ మరియు మిల్క్, జావ ఇవ్వటం కేసీఆర్ గారి ప్రభుత్వం ప్రారంభించినదే. అది కాంగ్రెస్ పథకం కాదు ఈ బడ్జెట్లో విద్యానిధి పథకం పెట్టలేదు, రూ.5 లక్షల విద్యా రుణం హామీ ఊసేలేదు 18 సంవత్సరాలు నిండిన బాలికలకు స్కూటీ పథకం లేదు రెండు లక్షల ఉద్యోగాలతో కూడిన జాబ్ కాలెండర్ అమలు చేయాలని ప్రియాంక గాంధీ ప్రచార హామీకి విలువ ఇవ్వని రేవంత్ ప్రభుత్వం రాజీనామా చేయాలని డిమాండ్.కార్యక్రమంలో విద్యార్థి సంఘం బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచుల పాలనను సమర్ధవంతంగా కొనసాగించాలి

**– నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**





**నాగర్ కర్నూల్ మార్చ్ 24 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

గ్రామ సర్పంచులు గ్రామంలోని సమస్యల పైన దృష్టి సారించి.. పాలన కొనసాగించాలని కలెక్టర్ అన్నారు. గ్రామ స్థాయి పాలనలో సర్పంచ్ పాత్రను బలోపేతం చేస్తేనే భవిష్యత్ లో శక్తివంతమైన రాజకీయ నాయకత్వం ఏర్పడుతుందని ,గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో సర్పంచ్‌లు ముందుండి నాయకత్వం వహించాలని,గ్రామాల అభివృద్ధితో పాటు గ్రామ ప్రతిష్టను పెంచే విధంగా పనిచేయాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ద్వారా తమ వ్యక్తిగత గౌరవాన్ని కూడా పెంపొందించుకోవాలని నూతన సర్పంచ్‌లకు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం పేర్కొన్నారు.

కొల్లాపూర్ డివిజన్ పరిధిలోని 72 గ్రామాలకు చెందిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు జిల్లా కేంద్రంలోని ఐడిఓసి ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన 4వ విడత శిక్షణా తరగతులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ. భారత రాజ్యాంగం దేశస్థాయిలో ప్రధానమంత్రి, రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి, జిల్లాస్థాయిలో జిల్లా కలెక్టర్ లకు ఏలాంటి బాధ్యతలు ఉంటాయో, ఆ విధమైన బాధ్యతగా వ్యవహరించేలా గ్రామస్థాయిలో సర్పంచులను నేరుగా ప్రజలే ఎన్నుకునే విధంగా రాజ్యాంగం ఈ అవకాశాలను కల్పించిందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు సర్పంచులు ఎలాంటి రాజకీయ పార్టీలకు తావు ఇవ్వకుండా తమ పరిపాలనను ప్రతి పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడేలా ఉండాలని, నేడు సర్పంచుల స్థాయిలో వచ్చే గౌరవం మర్యాదలతో రానున్న వ్యక్తిగత రాజకీయం అభ్యున్నతికి దోహదపడతాయని, మహిళా సర్పంచుల స్థానాల్లో కుటుంబ సభ్యుల జోక్యం కల్పించకుండా మహిళా సర్పంచులు తమ నాయకత్వ పటిమలను పెంపొందించుకోవాలన్నారు.

తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ లోటుపాట్లు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకువచ్చిపరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు.గ్రామ పాలనలో కుటుంబ సభ్యుల జోక్యానికి అవకాశం ఇవ్వకుండా, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పనిచేయాలని,గ్రామపంచాయతీలకు వచ్చే నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ సమన్వయంతో ముందుకు సాగాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2వ తేదీన నిర్వహించే గ్రామ సభలను విజయవంతం చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జీవి శ్యాంప్రసాద్ లాల్ మాట్లాడుతూ....., ప్రజలతో మమేకమై పారదర్శకంగా పాలన సాగించాలని, గ్రామంలో నెలకొని ఉన్న పరిస్థితులపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకుంటే సమస్యలను పరిష్కరించేందుకు వీలుంటుందని సూచించారు. పన్నులు, ఇతర స్థానిక వనరుల ద్వారా సమకూరే ఆదాయ వనరులపై దృష్టిని కేంద్రీకరించాలని, ఆదాయం సమకూరితే ప్రజోపయోగ పనులను చేపట్టి మౌలిక సదుపాయాలను మరింతగా మెరుగుపర్చుకోవచ్చని వినూత్న ఆలోచనలతో పల్లెల ప్రగతికి పాటుపడుతూ మంచి గుర్తింపు పొందాలని అదనపు కలెక్టర్ తెలిపారు. నిధులు, విధులను సక్రమంగా వినియోగిస్తూ, అందరి సమన్వయంతో గ్రామాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని మార్గనిర్దేశం చేశారు. ప్రజల అవసరాలను గుర్తిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాల్సిన గురుతర బాధ్యత సర్పంచుల పై ఉందని గ్రామాల పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలను అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అదనపు కలెక్టర్ సూచించారు.4 విడతలో కొల్లాపూర్, కోడేరు, పెద్దకొత్తపల్లి, పెంట్లవెల్లి మండలాలకు చెందిన 72 మంది నూతన సర్పంచ్‌లకు ఐదు రోజులపాటు శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్ చట్టం, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, ఆర్థిక నిర్వహణ, సామాజిక బాధ్యతలు, పారదర్శక పాలన అంశాలపై సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు జీవి శ్యాంప్రసాద్ లాల్, అమరేందర్,డిపిఓ శ్రీరాములు, డి.ఎల్.పి.ఓలు, ఎంపీడీవోలు, నూతన సర్పంచులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిపిఎల్-5 క్రికెట్ టోర్నీ ప్రారంభం







**చిన్నంబావి మార్చి 24 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల కేంద్రశివారులోని గూడెం గ్రామంలో శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని జీ పి ఎల్--5 క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం ప్రారంభమైంది. గ్రామ సర్పంచ్ కొత్త వెంకట్ రెడ్డి ప్రారంభించారు.ఈ టోర్నమెంట్‌లో విజేతలకు ఆకర్షణీయ బహుమతులు ప్రకటించారు. మొదటి బహుమతి రూ.20,000తో పాటు షీల్డ్, రెండవ బహుమతి రూ.15,000తో పాటు షీల్డ్ అందజేయనున్నారు. మొదటి బహుమతిని సర్పంచ్ కొత్త వెంకట్ రెడ్డి అందించగా, రెండవ బహుమతిని ఎం. రవి కుమార్ సాగర్ ప్రకటించారు. షీల్డ్ కోసం డాక్టర్ ఎం. కృష్ణ యాదవ్ రూ.11,500, మాజీ సర్పంచ్ మావిళ్ళపల్లి చక్రవర్తి రూ.10,000 విరాళంగా అందించారు.

మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీలు మార్చి 27న శ్రీరామనవమి రోజున ముగియనున్నాయి. విజేతలకు అదే రోజు బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సొంత డబ్బులతో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేసిన 13 వార్డు మెంబర్ రఫీ



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చి 24 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట మండలం కోటకొండ గ్రామ లో గత సర్పంచ్ ఎన్నికల సందర్భంగా సిపిఐ ఎంఎల్ పార్టీ అభ్యర్థి 13 వార్డ్ అభ్యర్థిగా పోటీ చేసి గెలవడం జరిగింది, తనను గెలిపించినందుకు అవార్డులో సొంత డబ్బులతో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, భగత్సింగ్ 95 వర్ధంతి సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హన్మన్న స్విచ్ ఆన్ చేశారు, షాహిద్ భగత్ సింగ్ కు నివాళులు అర్పిస్తూ అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ లో గెలిచిన ప్రజా ప్రతినిధులు గ్రామ,అభివృద్ధికి దోహదపడాలని కోరారు, అలాగే పార్టీ నుంచి గెలిచిన మిగతా వార్డ్ మెంబర్లు కూడా అందరూ గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని వారు సూచించారు, వార్డులో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడంతో ఆ వార్డులోని ప్రజలందరూ వార్డు మెంబర్ రఫీ అభినందిస్తున్నారు, కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, జిల్లా నాయకులు యాదగిరి, పీర్ మైనుద్దీన్ , అంబదాస్, అబ్దుల్ రెహమాన్, ఎదురింటి రాములు ఎదురింటి నరసింహ, సాయిలు,నాయకులు వార్డు సభ్యులు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## ప్రపంచ టిబి దినోత్సవం సందర్భంగా కోటకొండలో ర్యాలీ

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 24 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో ప్రపంచ టిబి దినోత్సవ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి కోటకొండ భగత్ సింగ్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది అన్నారు డాక్టర్ నరసింహారావు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ ప్రబలకుండా ఉండాలంటే వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత ఉంచుకోవాలని, అలాగే రెండు వారాల కంటే ఎక్కువ దగ్గు జ్వరం వల్ల నొప్పులాంటి ఉంటే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్ష చేసుకోవాలని ఒకవేళ అందులో టిబి అని నిర్ధారణ అయితే వారికి కావాల్సిన పూర్తి స్థాయిలో మందులు ఆరోగ్య కేంద్రంలో ఉన్నాయని అన్నారు, అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వారికి కావాల్సిన ఆహార పదార్థాలు ఇవ్వడం జరుగుతుందన్నారు, ప్రజలందరూ తప్పకుండా వ్యాధి ప్రబలకుండా ఉండాలంటే వ్యక్తిగత శుభ్రత పరిసరాల శుభ్రత పాటించాలని సూచించారు, కార్యక్రమంలో డాక్టర్ మొహమ్మద్ మంజూర్, డాక్టర్ చందన, డాక్టర్ శృతి, డాక్టర్ విరోజా డాక్టర్ వినోద్ , సూపర్వైజర్లు, లక్ష్మీ, సరస్వతి, ల్యాబ్ టెక్నీషియన్ దశరథ్,ఏఎన్ఎం లు ఆశ వర్కర్లు పాల్గొన్నారు



# ప్రభుత్వ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**వెల్దండ (ప్రజా జ్యోతి) మార్చి 24 :**
ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ అమలు చేస్తున్న "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ఆరోగ్య మిషన్" కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న స్పెషలిస్ట్ వైద్య శిబిరాలను ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. కె. రవికుమార్, వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం వెల్దండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ క్యాంపు ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిరంలో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, రోగులతో నేరుగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. జిల్లా ఆసుపత్రి నుంచి వచ్చిన స్త్రీరోగ నిపుణులు, శిశు వైద్యులు, ఎముకల వైద్యులు, కంటి వైద్యులు, దంత వైద్యులు మరియు జనరల్ ఫిజీషియన్లు పాల్గొని వివిధ రకాల ఆరోగ్య సమస్యలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్స మరియు మందులను అందించారు. దీని ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు వారి గ్రామాల వద్దే అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. ప్రపంచ క్షయవ్యాధి (టిబి) నియంత్రణ దినోత్సవం సందర్భంగా ప్రారంభించిన 100 రోజుల ప్రత్యేక కార్యక్రమం రెండో దశలో భాగంగా,



14 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరికీ టీబీ స్క్రీనింగ్ నిర్వహిస్తున్నామని చెప్పారు. టిబి లక్షణాలు ఉన్నవారు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరీక్షలు చేయించుకోవాలని, సమయానికి చికిత్స తీసుకుంటే టిబి పూర్తిగా నయం అవుతుందని వివరించారు. ప్రజల్లో టిబి పై అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని, టిబి వ్యాధి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. సమాజం మొత్తం కలిసి పనిచేస్తేనే టిబిని పూర్తిగా నిర్మూలించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. భీమానాయక్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపర్ స్పెషాలిటీ వైద్య బృందం డా. సమీరా , డా. ప్రమోద్, డా. సాయి తేజ, డా. లత, , డా. స్ఫూర్తి, డా. ఖదీర్ స్థానిక వైద్యాధికారి డా.సింధు, పర్యవేక్షణ అధికారులు మురళీకృష్ణ పాల్గొన్నారు

# భూగర్భ జలాల పెంపుపై దృష్టి సారించాలి.

**వెల్దండ( ప్రజా జ్యోతి) మార్చ్ 24 :**
వెల్దండ మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మంగళవారం నిర్వహించిన ప్రపంచ భూగర్భ జల దినోత్సవం సందర్భంగా ఎన్జీఓ ఆర్డీఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో భూగర్భ జల శాఖ జిల్లా అధికారి డి.దివ్య జ్యోతి, వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని, వారు మాట్లాడుతూ ప్రజలు భూగర్భ జలాలను రక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీఓ ఆర్డీఓ చిన్నమ్మథామస్, మండల వ్యవసాయాధికారిణి మంజుల, ఉప సర్పంచ్ ఎర్ర.శ్రీనివాస్ ముదిరాజ్ , ఇరీగేషన్ ఏఇ మాల్యా, మాజీ ఉప సర్పంచ్ క్యాసరపు వెంకటయ్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీధర్ , పంచాయితీ కార్యదర్శి గిరి గౌడ్, బయ్య మల్లయ్య ,వార్డు సభ్యులు పాలాది మల్లీశ్వరి రంగనాథం, రేవల్లి మనస రాజు, ముదికొండ కవిత రమేష్,



పసునోజు వాణి పురుషోత్తం, మారేపల్లి మంజుల శ్రీను, పిల్లి దేవేందర్ ముదిరాజ్, శిరుశనగండ్ల శేఖర్ , జంగిలి ఆనంద్ ,రవీందర్ రెడ్డి, రషీద్ , కొయ్యల పుల్లయ్య , కృపానందం, బొద్దం కృష్ణ రెడ్డి, రాజు, రాము, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాల విద్యార్థులచే క్షయ వ్యాధి అవగాహన ర్యాలీ




**నాగర్ కర్నూల్ : మార్చ్ 24 (ప్రజా జ్యోతి)**
నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని బిజినపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు నాగర్ కర్నూల్ వైద్య కళాశాల 2024 విద్యార్థులచే నిర్వహించిన క్షయ వ్యాధి అవగాహన ర్యాలీని వైద్యాధికారి డాక్టర్ పి.సృజన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో క్షయ వ్యాధిని త్వరగా గుర్తిస్తే,చికిత్సతో పాటు నిర్మూలన సాధ్యమవుతుంది అని అన్నారు. అనంతరంటీవీ ముక్త



భారత్ వారి ఆధ్వర్యంలో క్షయ వ్యాధిగ్రస్తులకు కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ నరేష్, మెడికోసోషల్ వర్కర్ డి.బాలమ్మ,హెల్త్ సూపర్వైజర్ అశోక్ కుమార్,చంద్రశేఖర్,క్షయ వ్యాధి సూపర్వైజర్ శ్రీనివాసులు,ఆరిఫ్,శ్రావణ్, మహిళా ఆరోగ్య కార్యకర్తలు కే.మంగ,శ్వేత,ఆశా కార్యకర్తలు,కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యుడికి మాజీ ఎమ్మెల్యే నివాళి

**మహమ్మదాబాద్ మార్చి 24 ( ప్రజా జ్యోతి )**
మహమ్మదాబాద్ మండలం గాడిర్యాల్ గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు చిన్న హన్మయ్య నిన్న రాత్రి నంచర్ల గేటు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. మంగళ వారం పరిగి మాజీ శాసన సభ్యుడు కొప్పుల మహేష్ రెడ్డి మృతుడి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన, కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేసి, భవిష్యత్తులోనూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాణిక్యమ్మ, మాజీ సర్పంచ్ వెంకట్రామి రెడ్డి, గ్రామానికి చెందిన పలువురు నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.



## బావోజీ జాతరకు శుభారంభం...

### వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**-ఏప్రిల్ 1-4 వరకు గిరిజన జాతర వైభవం**
**- అభివృద్ధి పనులను గుర్తుచేసిన నాయకులు**



**మహబూబ్‌నగర్, మార్చి 24 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో ఏప్రిల్ 1 నుండి 4వ తేదీ వరకు నిర్వహించనున్న గిరిజన బావోజీ జాతర వాల్ పోస్టర్‌ను మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బావోజీ దేవాలయ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ రూ.8 కోట్ల వ్యయంతో వంతెన నిర్మాణం, రూ.50 లక్షలతో బంజారా భవన్, మరో రూ.50 లక్షలతో దేవాలయ అభివృద్ధి పనులు చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ జాతరను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్త రంగానాయక్, జిల్లా గిరిజన సేవాసంఘం ప్రధాన కార్యదర్శి ముడావత్ ప్రతాప్ నాయక్, శ్రీనివాస్ పటేల్, మొగులప్ప, పి. ఆంజనేయ రెడ్డి, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన చిన్నంబావి పోలీసులు

### -డ్రగ్స్ మరియు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి స్థానిక హెడ్ కానిస్టేబుల్ మహేశ్వర్

**చిన్నంబావి మార్చి 24 (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండల కేంద్రంలోని జాతీయ రహదారి భద్రత పై మరియు అవేర్ నెస్ ప్రోగ్రాం లో భాగంగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా అవేర్ నెస్ కార్యక్రమాన్ని మంగళవారం చిన్నంబావి మండల ఎస్సై రామన్ గౌడ్ ఆదేశాల మేరకు చిన్నంబావి మండల కేంద్రం బస్టాండ్ సమీపంలో వాహనదారులతో ప్రోగ్రాన్ని పోలీస్ అధికారులు నిర్వహించారు. మండల హెడ్ కానిస్టేబుల్ మహేశ్వర్ మాట్లాడుతూ రోడ్డుపై వాహనాలను నడిపే సమయంలో ప్రమాదాలకు జరగకుండా వాహనదారులకు అవగాహన కల్పించారు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు డ్రగ్స్ బారినపడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అన్నారు అదేవిధంగా హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించడం తప్పనిసరి అన్నారు డ్రంకెన్ డ్రైవ్ సెల్ ఫోన్ డ్రైవ్ లకు దూరంగా ఉండాలన్నారు
ఆరోగ్యం ఉండడానికి ప్రోగ్రాం నిర్వహించడం జరిగిందని తెలిపారు. రోడ్డుపై వెళ్లే సమయంలో టూ వీలర్ వాహనదారులు హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్ డ్రైవర్ తప్పనిసరిగా సీట్ బెల్ట్ వేసుకోవాలని వాహనదారులకు పలు జాగ్రత్తలు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ మహేశ్వర్, రాంబాబు, రామకృష్ణ, పార్వతి, అనిత, వాహదారులు, ప్రజలు పాల్గోన్నారు.





# దివ్యాంగుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలి

### – అదనపు కలెక్టర్ హరిప్రియ
### – సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష

**మహబూబ్‌నగర్, మార్చి 24 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
జిల్లాలో దివ్యాంగుల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘాల కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలోని దివ్యాంగుల సమస్యలు, ఫిర్యాదులను అధికారులు ప్రత్యేక శ్రద్ధతో త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. దివ్యాంగులకు అందించే సేవలు సమర్థవంతంగా అందాలని సూచించారు. యుడి ఐడి కార్డుల్లో పేర్లలో ఉన్న తప్పులను సరిచేసి, వారికి అందాల్సిన పెన్షన్లు, ఇతర సంక్షేమ పథకాలు నిరభ్యంతరంగా అందేలా చూడాలని చెప్పారు. దివ్యాంగులకు డబుల్ బెడ్ రూమ్ గృహాల కేటాయింపులో 5 శాతం రిజర్వేషన్‌ను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో దివ్యాంగులు సమావేశాలు నిర్వహించుకునేందుకు ప్రత్యేక భవనం నిర్మాణంపై ప్రతిపాదనను పరిశీలిస్తామని తెలిపారు. దివ్యాంగులకు సంబంధించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా



సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగం మాట్లాడుతూ, దివ్యాంగుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలపై వివరాలు వెల్లడించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ యం.యాదయ్య, జిల్లా వైద్య అధికారి డా. కృష్ణ, జిల్లా క్రైమ్ బ్రాంచ్ డి.ఎస్.పి వెంకట రమణ రెడ్డి, దివ్యాంగుల సంక్షేమ సంఘ సభ్యులు ఎ. నరేందర్, టీ. వెంకటేష్, టి. మధు బాబు, వై. శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు హజ్ యాత్రికులకు టీకాలు

### –జిల్లా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు టీకాలు
### –జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షులు షేక్ ఫరీద్ అహ్మద్

**నాగర్ కర్నూల్ : మార్చి 24 (ప్రజా జ్యోతి)**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా జనరల్ ఆసుపత్రిలో ఈనెల 25న,నాగర్ కర్నూల్ జిల్లా నుంచి హజ్ యాత్రకు వెళుతున్న వారికి వైద్య పరీక్షలతో పాటు టీకాలు వేయనున్నట్లు జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేఖ్ ఫరీద్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర సొసైటీ,ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యుల సారథ్యంలో ఈకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. హెల్త్ ఎడ్యుకేటర్ డాక్టర్ ఓరుగంటి శ్రీనివాసులు, డాక్టర్ సురేష్ బాబు,జిల్లా ఇమ్యునైజేషన్ డాక్టర్.రవికుమార్ నాయక్,డిఎంహెచ్ఓ ల పర్యవేక్షణలో వైద్య పరీక్షలు టీకాల నిర్వహణ ఉంటుందని ఆయన తెలిపారు.టీకాలు వైద్య పరీక్షలకు వచ్చే హజ్ యాత్రికులు పాస్పోర్ట్ కాపీ, కవర్ నెంబర్ జిరాక్స్,ఆధార్ జిరాక్స్ ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో,గతంలో చేయించుకున్న వైద్య పరీక్షల రిపోర్టు తీసుకొని రావాలని ఇతర వివరాల కోసం 9154561788-9912873342,9052542716 మొబైల్ నెంబర్లకు సంప్రదించాలని,నాగర్కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట కొల్లాపూర్ కల్వకుర్తి నాగర్ కర్నూల్ నియోజకవర్గాల నుంచి హజ్ యాత్రకు వెళ్తున్న భక్తులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లాహజ్ సొసైటీ అధ్యక్షుడు షేఖ్ ఫరీద్ అహ్మద్ తెలిపారు.



# శ్రీశైలం నిర్వాసితుల బతుకులు బూడిదైపోయినా... బాధలే మిగిల్చిన 98 జీవో!"

### –నీరులో మునిగింది ఇల్లు మాత్రమే కాదు... నిర్వాసితుల భవిష్యత్తే!"
### –5 రూపాయల భోజనంతో బ్రతుకుతున్నాం... మా కడుపు మంట వినిపించదా ప్రభుత్వాలకి"

**చిన్నంబావి మార్చి 24 (ప్రజాజ్యోతి)**
శ్రీశైలం ప్రాజెక్టు కోసం 1980లో నీటి ముంపులో ఇల్లు, భూములు కోల్పోయిన 98 జీవో నిర్వాసితుల బతుకులు... ఇవాళ కూడా అదే చీకటిలో మగ్గుతున్నాయి. అప్పట్లో "అభివృద్ధి" పేరిట బలిచేసిన ఈ కుటుంబాలు, నేటికి కూడా ప్రభుత్వాల నిర్లక్ష్యానికి బలవుతున్నాయి. ఒకప్పుడు తమ సొంత భూముల్లో బతికిన వారు... ఇప్పుడు హైదరాబాదు వీధుల్లో 5 రూపాయల భోజనం కోసం క్యూలో నిలబడాల్సిన పరిస్థితి! చెట్టు కింద నేలపై కూర్చొని అన్నం ముక్క కోసం పోరాడుతున్న ఈ దృశ్యాలు... పాలకులకు కనిపించడంలేదా?ప్రజాదర్బార్ చుట్టూ తిరుగుతూ "ఉద్యోగాలు ఇవ్వండి" అని అడుగుతున్నా... వినేవాళ్లు లేరు! విన్నా స్పందన లేదు! ఆశలు నెరవేరక మనస్తాపంతో పలువురు గుండెపోటుతో ప్రాణాలు కోల్పోతున్నా... ఎవరికీ పట్టదా?"మా బతుకులు మట్టిలో కలిశాయి... కనీసం మా పిల్లల భవిష్యత్తైనా కాపాడండి" అంటూ నిర్వాసితులు ఆర్తనాదం చేస్తున్నారు. కానీ ప్రతి ప్రభుత్వం మారినా... మాటలు మారుతున్నాయి గాని మా గతి మారడం లేదు అంటూ మండిపడుతున్నారు.ఇప్పటికైనా మంత్రి జూపల్లి కృష్ణారావు, వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ముందుకు వచ్చి... మిగిలిపోయిన నిర్వాసితులకు వెంటనే ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.ఇంకెంత కాలం ఈ బాధ? ఇంకెంత కాలం ఈ నిర్లక్ష్యం?నిర్వాసితుల కడుపు మంట చల్లారాలంటే... ప్రభుత్వం వెంటనే స్పందించాల్సిందే!



## మైనర్‌పై అత్యాచారం యత్నం

### నిందితుడికి 7 ఏళ్ల జైలు, 20వేల జరిమాన

**గోపాల్‌పేట, మార్చి 24 (ప్రజాజ్యోతి)**
: మైనర్ బాలికపై అత్యాచారం చేయడానికి యత్నించిన నిందితుడికి కోర్టు 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు ?20 వేల జరిమానా విధించింది. మండలంలోని ఏదుల గ్రామంలో 2023 అక్టోబర్ 31 రాత్రి ఈ ఘటన జరిగింది. బాధిత బాలిక తన పొలం వద్ద మోటార్ ఆఫ్ చేసి ఇంటికి తిరిగి వస్తుండగా, అదే గ్రామానికి చెందిన సింగం శివుడు (పుల్లయ్య) ఆమెను బలవంతంగా పక్కకు తీసుకెళ్లి అత్యాచారం చేయడానికి యత్నించాడు. బాలిక ధైర్యంగా ప్రతిఘటించి తప్పించుకుని అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేసింది. గోపాల్‌పేట్ ఎస్సై వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సాక్షుల వాంగ్మూలాలు, సాంకేతిక ఆధారాలు సేకరించి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అనంతరం కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. కేసును విచారించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్. సునీత నిందితుడికి 7 సంవత్సరాల జైలు శిక్షతో పాటు ?20 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో పనిచేసిన ఎస్సై జగన్, కోర్టు లైజనింగ్ అధికారి కె. సత్యం, కోర్టు కానిస్టేబుల్ రమేష్ నాయక్ తదితరులను జిల్లా ఎస్పీ సునిత రెడ్డి అభినందించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలు భయపడకుండా ఫిర్యాదు చేయాలని సూచించారు.

## నవోదయలో మహబూబ్‌నగర్ విద్యార్థి

### – ఆల్ ఇండియా టాప్‌తో ఫిరోజ్ సత్తా చాటాడు
### –జిల్లా విద్యార్థుల ర్యాంకుల వర్షం : కలెక్టర్ ప్రశంసలు



**మహబూబ్‌నగర్, మార్చి 24 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నవోదయ విద్యాలయ 6వ తరగతి ప్రవేశ పరీక్షలో మహబూబ్‌నగర్ జిల్లా విద్యార్థులు ప్రతిభ చాటుకున్నారు. ఈ పరీక్షలో ఎం.డి. ఫిరోజ్ 100కి 100 మార్కులు సాధించి ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్‌ను కైవసం చేసుకున్నారు. అలాగే ఆర్. నిఖిల్ ఓవరాల్ 7వ ర్యాంక్‌ను, కె. అవినాష్ ఓవరాల్ 66వ ర్యాంక్‌ను సాధించి జిల్లాకు కీర్తి తెచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాను విద్యార్థులు కలిసి తమ విజయాన్ని పంచుకున్నారు. విద్యార్థుల ప్రతిభను కలెక్టర్ అభినందించి, వారి తల్లిదండ్రులు మరియు గురువుల కృషిని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో శ్రీ సాయి నవోదయ ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ కళా వెంకట్ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మార్చ్ 31 లోగా ఇంటి పన్నులు చెల్లించండి

**నాగర్ కర్నూల్ మార్చి 24 (ప్రజా జ్యోతి)**



225 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మున్సిపల్ పనుల చెల్లింపు గడువు ఈనెల 31 తో ముగియానుందని మునిసిపల్ చైర్మన్ తెలిపారు నాగర్కర్నూల్ పట్టణంలో మొత్తం 7 కోట్ల పన్నులు వసూలు కావాల్సి ఉండగా ఇప్పటివరకు రూపాయలు నాలుగు కోట్లు మాత్రమే వసూలు అయినట్టు ఆయన వెల్లడించారు గడవలోగా పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు బకాయిలు ఉన్నవారు త్వరగా చెల్లించాలని ఆయన కోరారు

# ప్రపంచ టీబీ దినోత్సవ టిబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం



ధన్వాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రారంభం



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 24( ప్రజా జ్యోతి)**
వరల్డ్ టీబీ డే 2026 టీబి ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల కార్యక్రమములో భాగంగా నాడు వరల్డ్ టిబి డే 26 టీబి ముక్తుభారత్ అభియాన్ సందర్భంగా వందరోజుల క్యాంపియన్ కార్యక్రమంలో భాగంగా పీహెచ్సీ దన్వాడ యందు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ కే జయచంద్ర మోహన్ గారు గ్రామ సర్పంచ్ శ్రీమతి జ్యోతి గారు మరియు ఉపసర్పంచ్ పూజారి నర్సింలు గారి చేతుల మీద ప్రారంభించడం జరిగింది. ఇట్టి టీవీ క్యాంపులో 14 సంవత్సరాల పైబడిన ఆడవాళ్లకు స్క్రీనింగ్ నిర్వహించి 50 మంది సస్పెక్టెడ్ కేసులుగా గుర్తించడం జరిగింది. వాళ్ళు టీబీ అని పురస్కరించుకొని విద్యార్థుల ద్వారా మరియు సిబ్బంది ఆశా కార్యకర్తల ద్వారా అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డిఎంహెచ్వో మాట్లాడుతూ టీబీ రహిత రాష్ట్రంగా మార్చాలని ఇందుకు ప్రజలు మరియు ప్రజాప్రతినిధుల సహకారం అవసరమని తెలిపారు గ్రామ సర్పంచ్ శ్రీమతి జ్యోతి గారు మాట్లాడుతూ ప్రజలందరూ వైద్యులు తెలిపిన విధంగా పాటిస్తే టీబి వ్యాధిని నిర్మూలించవచ్చు అని తెలిపారు ప్రోగ్రాం అధికారి డాక్టర్ సత్య ప్రకాష్ రెడ్డి గారు టీబి వ్యాధి నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించి ఉత్తమ సేవలు అందించిన వైద్య సిబ్బందికి మరియు సర్పంచ్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని పురస్కరించింది డాక్టర్ రాజకుమార్ రెడ్డి గారు బీస్మా ఫౌండేషన్ అధ్యక్షులు టిబి వ్యాది గ్రస్తులకు న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ చేయడం జరిగింది అదే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి అభివృద్ధి అవసరాల గురించి తన వంతు సహాయం అందిస్తానని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ అనుష పాటిల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీకాంత్ డాక్టర్ సత్య ప్రకాష్ రెడ్డి ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సాయిరాం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మునిర్,డాక్టర్ సాయి సింధుజ మరియు జిల్లా కోఆర్డినేటర్ అశోక్ కుమార్ అరవింద్ కుమార్ మరియు ఎంపీహెచ్ఓ కతలప్ప పిహెచ్ఎన్ ఆశమ్మ టీబీ సిబ్బంది శ్రీధర్ ప్రసాద్ శివకుమార్ మౌనిక కృష్ణవేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఏఎన్ఎం ఆశలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఆన్లైన్లోలో ఇసుకను తీసుకోవాలి

### అక్రమ ఇసుక తరలిస్తే కఠిన చర్యలు...

**కొల్లాపూర్ మార్చి 25 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ మండల పరిధిలో ఉన్న ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ యజమానులకు కొల్లాపూర్ పట్టణ ఎస్సై బండారి సురేష్ సూచనలు, ఇసుక కావాలి అనుకునే వాళ్ళు మొదలుగా ఎమ్మార్వో ఆఫీస్ కి వెళ్లి ఆన్లైన్లో15.000 రూపాయలు కట్టి అప్లై చేసుకోవాలి, ఆతర్వాతనే ఇసుకను తరలించాలని ఎస్సై వివరించారు.ఒకవేళ ఇల్లీగల్ గా ఇసుకను తరలిస్తే ట్రాక్టర్ల మొదటిసారి పట్టుబడితే 25 వేల రూపాయలు జరిమానా, రెండవసారి ట్రాక్టర్ దొరికితే 50వేల రూపాయలు జరిమానా. మూడవసారి ట్రాక్టర్ దొరుకుతే మొత్తానికే ట్రాక్టర్లు సీల్ చేసి వారిపై కేసులు పెట్టే అవకాశం ఉందని ఎస్సై మాట్లాడారు. ఈరోజు నుంచే ట్రాక్టర్ యజమానులకు ఈ నిబంధనల ప్రకారం నడుచుకోవాలి. ఇందులో భాగంగానే మున్న కలెక్టర్ తో చర్చలు జరిపి అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి అని కలెక్టర్ ఆదేశాలు ఉన్నాయి. అందువలన ప్రజలకు ఇసుక అవసరం ఉన్నది అంటే ఆన్లైన్ లో అప్లై చేసుకోవాలి అప్పుడు ఇసుకకు పర్మిషన్ రెవెన్యూ ఎమ్మార్వో ఇస్తారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కావాలి అనుకుంటే ఇలాగే ఆన్లైన్లో 15వేల రూపాయలు కట్టి అప్లై చేసుకోవాలి అప్పుడే మీకు పర్మిషన్ ఎమ్మార్వో ఇస్తారు, ఇన్ఫర్మేషన్ వచ్చిన తర్వాతనే ఇసుకను తరలించుకోవాలి. ఇలా చేస్తేప్రభుత్వానికి ఆదాయము పెరుగుతుంది కనుక ప్రజలు తప్పనిసరిగా ఈ విషయానికి సహకరించాలని కొల్లాపూర్ ఎస్సై బండారి సురేష్ విజ్ఞప్తి చేశారు.



### ఆస్తి పన్ను బకాయిలపై కఠిన చర్యలు

### పన్ను చెల్లించి పట్టణాభివృద్ధికి తోడ్పడాలి : కమిషనర్ రామానుజుల రెడ్డి

మహబూబ్ నగర్, మార్చి 24 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్ నగర్ పట్టణంలో ఆస్తి పన్ను వసూళ్లపై మున్సిపల్ పాలక సంస్థ కమిషనర్ రామానుజుల రెడ్డి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ కాలనీ, శాశబ్ గుట్ట, బండమీదపల్లి మరియు మర్లు ప్రాంతాల్లో పన్ను వసూళ్లు నిర్వహిస్తున్న ప్రత్యేక బృందాలతో కలిసి పరిస్థితిని సమీక్షించారు.ఆస్తి పన్ను చెల్లించని బకాయిదారులపై కఠిన చర్యలు చేపడుతూ, పన్ను బకాయిలు ఉన్న కొంతమంది షాపులను సీజ్ చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఆస్తి పన్నును వెంటనే చెల్లించి పట్టణాభివృద్ధికి ప్రజలు సహకరించాలని సూచించారు. పన్ను వసూళ్లను మరింత వేగవంతం చేసి, మున్సిపల్ సేవలను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఈఈ హేమలత, ఏసీపీ కరుణాకర్, ఏఎంసీ రాజన్న మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## జనగణనకు సన్నద్ధం

- చార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లకు ప్రత్యేక శిక్షణ
- విధుల నిర్వహణపై అధికారులు అవగాహన



**మహబూబ్ నగర్, మార్చి 24 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎన్.ఐ.సి సమావేశ మందిరంలో మంగళవారం జనగణనకు సంబంధించి చార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జనగణనలో చార్జ్ స్థాయిలో నిర్వహించవలసిన విధులు, బాధ్యతలపై జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి, సెన్సస్ డైరెక్టరేట్ జె.డి లాజర్ బొంతు, ఏ.డి అర్థనారి సామిలు సమగ్రంగా వివరించారు. జనగణన ప్రక్రియను ఖచ్చితత్వంతో, సమయపాలనతో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు వేగం పెంచండి

**అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**



మహబూబ్‌నగర్, మార్చి 24 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జిల్లాలో అభివృద్ధి పనుల పురోగతి, ప్రభుత్వ ప్రధాన పథకాల అమలుపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మంగళవారం వెబెక్స్ ద్వారా వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయడానికి మండలాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించాలని ఎంపీడీవోలకు సూచించారు. ప్రభుత్వ పథకాల అమలు సమర్థవంతంగా జరుగేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, ప్రజలకు అందే సేవల్లో ఎటువంటి ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లాలోని ఎంపీడీవోలు, ఏపీఎంలు, ఏపీవోలు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. సమావేశానికి సీఈఓ జెడ్పీ వెంకట రెడ్డి, డీపీఓ, పీడీ హౌసింగ్ ఉపేందర్ రెడ్డి, డీఆర్డీఓ నర్సింహులు హాజరయ్యారు.

## మహిళలు షీ టీమ్ పై అవగాహన కల్గి ఉండాలి

**నాగర్ కర్నూల్ : మార్చ్ 24 (ప్రజా జ్యోతి)**
మహిళలు,విద్యార్థినిలు షీ టీమ్ కార్యక్రమాలపై అవగాహన కల్గి ఉండాలని షీ టీమ్ ఏ.ఎస్.ఐ విజయలక్ష్మి అన్నారు.జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్,అడిషనల్ ఎస్పీ నోముల వెంకటేశ్వర్లు ల ఆదేశానుసారం మంగళవారం కోడేరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కస్తూరిబా గాంధీ విద్యాలయం లో "షీ"టీమ్ ఏఎస్ఐ విజయలక్ష్మి ఆధ్వర్యంలో మహిళలకు అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూమహిళలపై జరుగుతున్న నేరలపై అవగాహనకల్పించేందుకు ఈసదస్సు నిర్వహించడం ముఖ్య ఉద్దేశమని అన్నారు.మహిళలపై జరుగుతున్న నేరాలు డయల్ 100,"షీ"టీమ్ నెంబర్ 181,సీసీకెమెరాలు,బాల్యవివాహాలు,బాల కార్మిక వ్యవస్థ,కమ్యూనిటీ పోలీసింగ్,మానవ అక్రమ రవాణా,మద్యపాన నిషేధం,బ్యాంకింగ్ ఆన్లైన్ మోసాలు,గంజాయి నిర్మూలన,డ్రగ్స్ నిషేధం,సైబర్ క్రైమ్ నెంబర్ 1930 పై అవగాహన,పోక్సో,నిర్భయ కేసుల పట్ల మహిళలు అవగాహన కలిగి ఉండాలని అన్నారు.